తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

మంగళవారం, జనవరి 13, 2026 | సంపుటి-2 సంచిక-24 పేజీలు-13

The Largest Readers Local Digital Daily




## వేసవికి తగ్గట్టుగా బీరు ఉత్పత్తి చేపట్టాలి!

- డిమాండ్ కు తగ్గ మద్యం తయారు చేయాలి
- ఎక్సైజ్ సెక్రెటరీ ఎం.రఘునందన్ రావు, కమీషనర్ సి.హరికిరణ్

2

## వయోవృద్ధుల సంక్షేమానికి అండగా ప్రభుత్వం

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను వర్చువల్ గా ప్రారంభించిన సీఎం



2



# ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎగిరేది గులాబీ జెండానే

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు
- 17 మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ
- కాంగ్రెస్ వైఫల్యాలను, మోసపూరిత హామీలను ఎండగట్టాలి
- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో హరీష్ రావు పిలుపు

3

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని మొత్తం 17 మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ వేదికగా ఉమ్మడి మెదక్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం హరీష్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాణిక్యరావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, శంభీపూర్ రాజుతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, 17 మున్సిపాలిటీలకు సంబంధించిన ఇన్చార్జీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. పల్లెల నుంచి పట్నాల దాకా అంతా అస్తవ్యస్తమే. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రగతితో దేశానికి ఆదర్శంగా నిలిచిన మన మున్సిపాలిటీలు నేడు నిర్వహణ లేక కళ తప్పాయన్నారు. (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

స్నేహ పూర్వక ఆటలే..

## క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయి

- క్రీడోత్సవాల ముగింపులో సిజిఆర్ కు ప్రశంసలు
- క్రీడోత్సవాలను తిలకించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హనుమంత్ రెడ్డి

6







7

## ఏది.. ఆనాటి సంక్రాంతి సంస్కృతి

కల తప్పుతున్న సంక్రాంతి

కనబడని గంగిరెద్దులు.. కనుమరుగవుతున్న హరిదాసులు

# జల జగడం షురూ

- సింగూర్ నీళ్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట
- నీళ్లు ఇవ్వకుంటే క్రాప్ హాలీడ్ ప్రకటించి రైతులకు ఎకరాకు రూ 25వేలు ఇవ్వాలి
- సింగూర్ నీళ్ల కోసం పోస్ట్ కార్డు ఉద్యమం చేస్తాం
- లోకల్ ఎమ్మెల్యే కు ఇసుక దందా మీద ఉన్న రైతులపై లేదు
- ఎద్దు ఏడ్చినా ఎవుసం.. రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదు
- కాంగ్రెస్ వచ్చింది.. కష్టాలు తెచ్చింది
- రైతులకూ కరెంట్ కష్టాలు తప్పడం లేదు
- రైతు ధర్నాలో ఎమ్మెల్యే సునీతా రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మ

4



మెదక్ జిల్లా రైతంగానికి హక్కుగా రావాల్సిన సింగూరు నీళ్లను పంటలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అధ్యక్షతన మెదక్ కలెక్టరెట్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా రెడ్డి హాజరై మాట్లాడారు. సింగూరు ప్రాజెక్ట్ రిపేర్ పేరుతో నీళ్లు ఇవ్వకుంటే క్రాప్ హాలీడ్ ప్రకటించి రైతులకు ఎకరానికి రూ 25వేల పరిహారం ఇవ్వాలని సునీతా రెడ్డి డిమాండ్ చేశారు. గత పదేళ్లలో కెసిఆర్ నాయకత్వంలో ఏ రోజు రైతులు రోడ్డు ఎక్కలేదని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రోడ్లెక్కి ఆందోళన చేసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగూర్ జలాలను మెదక్ జిల్లా కే కేటాయించింది కెసిఆర్ యేనన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చింది.. రైతులకు కష్టాలు తెచ్చిందని ఏద్దేవా చేశారు.

- ప్రత్యేక ప్రతినిధి, (సిరి న్యూస్)

# వయోవృద్ధుల సంక్షేమానికి అండగా ప్రభుత్వం





- **రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను వర్చువల్ గా ప్రారంభించిన సీఎం**

**సంగారెడ్డి, జనవరి 12(సిరిన్యూస్):** దేశంలో ఎక్కడా లేనివిధంగా వయోవృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కుటుంబంలా అండగా నిలిచి మానసిక ఉత్సాహాన్ని అందించే లక్ష్యంతో ప్రణామ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్లను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో పట్టణంలోని మహిళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా ప్రాంగణంలోని డే కేర్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి తో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం డే కేర్ సెంటర్లను ప్రారంభించిందని తెలిపారు. వృద్ధులు మానసికంగా ఉల్లాసంగా, ఆరోగ్యంగా గడపడానికి ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను జిల్లా సంక్షేమ అధికారి,మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ డే కేర్ సెంటర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వ పని దినాల్లో పనిచేస్తుందని తెలిపారు. వయోవృద్ధుల విజ్ఞానం, వినోదం కోసం లైబ్రరీ, టీవీ సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. మానసిక ఉల్లాసం కోసం క్యారం, చెస్, టేబుల్ టెన్నిస్ వంటి ఇండోర్ గేమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రముఖ వైద్యులచే ఆరోగ్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా డే కేర్ సెంటర్‌లో ప్రతిరోజూ ఉచితంగా టీ, స్నాక్స్ అందించడం జరుగుతుందని వెల్లడించారు. కేంద్రంలో ఇంకా ఏవైనా అవసరాలు ఉంటే వృద్ధులు తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధుల కోసం ఇంత మంచి సదుపాయాన్ని కల్పించడం వారి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని, తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. జిల్లాలోని వయోవృద్ధులందరూ ఈ డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా మహిళా సంక్షేమ అధికారి లలిత కుమారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ వనజా రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, సిడిపిఓ, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఐఎస్ఎఫ్-2026 విజయవంతానికి

# సమన్వయమే కీలకం

- **తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్**




**సంగారెడ్డి, జనవరి 12(సిరిన్యూస్):** ఈనెల 18 నుంచి 23 వరకు సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్-2026ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ సూచించారు. సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్-2026 ఏర్పాట్లలో భాగంగా సోమవారం తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌కు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మొత్తం 22 కమిటీలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతి, భోజనం, రవాణా, భద్రత, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, విద్యుత్, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రతిష్టకు ఈ సైన్స్ ఫెయిర్ మైలురాయిగా నిలవనున్నందున అధికారులు సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి,నోడల్ అధికారి లింబాజీ , ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, విజయ్ కుమార్,వివిధ కమిటీల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవికి తగ్గట్టుగా బీరు ఉత్పత్తి చేపట్టాలి!

- **డిమాండ్ కు తగ్గ మద్యం తయారు చేయాలి**
- **ఎక్సైజ్ సెక్రెటరీ ఎం.రఘునందన్ రావు, కమిషనర్ సి.హరికిరణ్**

**సంగారెడ్డి, జనవరి 12(సిరిన్యూస్):** వేసవి అవసరాలకు తగ్గట్టుగా బీర్ కంపెనీలు తమ ఉత్పత్తులను సిద్ధంగా ఉంచుకోవాలని ఎక్సైజ్ సెక్రటరీ ఎం.రఘునందన్ రావు, ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ లు కంపెనీలకు సూచించారు. సోమవా రం మల్లేపల్లిలోని బీరు కంపెనీనిని సందర్శించారు. ఈ సందర్భంగా బీర్ తయారీ విధానాన్ని పరిశీలించి పాటించాల్సిన ప్రమాణాలు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాబోవు వేసవి కాలంలో డిమాండ్ కి తగ్గట్టుగా బీరు ఉత్పత్తి, సరఫరా ఉండేలా చూడాలని బ్రేవరీ యాజమాన్యంను ఆదేశించారు. తయారీకి అవసరమగు ముడి సరకును ముందే సేకరించి ఉంచుకోవాలని ఆదేశించారు. అదేవిదంగా బ్రేవరీ అధికారులను మిగతా ఐదు బ్రేవరీ కంపెనీలు కుడా డిమాండుకు తగినంత బీరు తయారీ చేయవలసిందిగా ఆదేశించారు. అనంతరం రఘునందన్ రావు, సెక్రటరీ హరికిరణ్ ప్రైమరీ డిస్టిలరీ చౌట్కూరును సందర్శిం చారు. ఈ సందర్భంగా ఈఎన్ఏ తయారీ విధానాన్ని పరిశీలించి పాటించాల్సిన ప్రమాణాలు తెలుసుకున్నారు. స్పిరిట్ ఉత్పత్తిలో వాడే ముడి సరకు క్వాలి టీని కుడా ఎప్పటి కప్పుడు పరిశీలించాలని ఆదేశిం చారు. రాష్ట్రంలో డిమాండ్ కి తగ్గట్టు ఉత్పత్తి, సరఫరా ఉండేలా చూసు కోవాలని డిస్టిలరీ యాజమాన్యంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీపీఈ సురేష్ రాథోడ్, డీసీ జె.హరికిషన్, ఎక్సైజ్ అధికారులు చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, శీలం శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరెడ్డి, డీపీఈవో సంగారెడ్డి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.








# ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎగిరేది గులాబీ జెండానే

- మాజీ మంత్రి హరీష్ రావు
- 17 మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ
- కాంగ్రెస్ వైఫల్యాలను, మోసపూరిత హామీలను ఎండగట్టాలి
- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో హరీష్ రావు పిలుపు

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్): త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని మొత్తం 17 మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ వేదికగా ఉమ్మడి మెదక్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం హరీష్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాణిక్యరావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, శంభీపూర్ రాజుతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, 17 మున్సిపాలిటీలకు సంబంధించిన ఇన్చార్జీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. పల్లెల నుంచి పట్నాల దాకా అంతా అస్తవ్యస్తమే. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రగతితో దేశానికి ఆదర్శంగా నిలిచిన మన మున్సిపాలిటీలు నేడు నిర్వహణ లేక కళ తప్పాయన్నారు. కనీసం వీధి లైట్లు వేయలేని, మురికి కాలువలు శుభ్రం చేయలేని దయనీయ స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీల రూపురేఖలే మారిపోయాయి. పట్టణాల అభివృద్ధి కోసం ప్రతినెలా క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిన ఘనత కేసీఆర్ గారిది. ఆ నిధులతోనే ప్రతి మున్సిపాలిటీలో వైకుంఠధామాలు, వెజ్-నాన్ వెజ్ మార్కెట్లు, డంపింగ్ యార్డులు నిర్మించుకున్నాం. పారిశుధ్యం కోసం కొత్త వాహనాలు కొని, పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దాం. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వక, ఉన్నవాటిని నిర్వహించలేక పట్టణాలను గాలికొదిలేసిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాం. కానీ నేడు కాంగ్రెస్ పాలనలో కనీసం ఆ మంచినీటి సరఫరాను నిర్వహించడం కూడా చేతకాక ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. డ్రైనేజీల నిర్వహణ, పారిశుధ్యం వంటి కనీస అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందన్నారు. అధికారంలోకి వస్తే వృద్ధులకు రూ. 4000 పించను, మహిళలకు రూ. 2500, విద్యార్థులకు భరోసా ఇస్తామని చెప్పి.. తీరా గద్దెనెక్కాక ఆ హామీలన్నింటినీ తుంగలో తొక్కిందన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ తీరును ఎక్కడికక్కడ ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మంచి విజయాన్ని సాధించిందని, అదే ఉత్సాహంతో రానున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీని మరింత బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. నాయకులంతా ఏకతాటిపై నిలిచి ఐక్యంగా పనిచేయాలని, కార్యకర్తలు, నాయకులు ప్రతి ఇంటికి వెళ్లాలన్నారు. నాడు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి నేడు కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అన్యాయంపై ప్రజలకు వివరించాలి. సోషల్ మీడియాలోనూ, జనంలోనూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఉమ్మడి మెదక్ జిల్లాలోని 17కు 17 మున్సిపాలిటీల్లో తిరిగి గులాబీ జెండాను రెపరెపలాడించాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.











- సింగూర్ నీళ్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట
- నీళ్లు ఇవ్వకుంటే క్రాఫ్ హాలీడ్ ప్రకటించి రైతులకు ఎకరాకు రూ 25వేలు ఇవ్వాలి
- సింగూర్ నీళ్ల కోసం పోస్ట్ కార్డు ఉద్యమం చేస్తాం
- లోకల్ ఎమ్మెల్యే కు ఇసుక దందా మీద ఉన్న రైతులపై లేదు
- ఎద్దు ఏడ్చినా ఎవుసం.. రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదు
- కాంగ్రెస్ వచ్చింది.. కష్టాలు తెచ్చింది
- రైతులకూ కరెంట్ కష్టాలు తప్పడం లేదు
- రైతు ధర్నాలో ఎమ్మెల్యే సునీతా రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మ
- కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ నేతలు

# జల జగడం షురూ

**ప్రత్యేక ప్రతినిధి:జనవరి 12(సిరి న్యూస్):** మెదక్ జిల్లా రైతంగానికి హక్కుగా రావాల్సిన సింగూరు నీళ్లను పంటలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అధ్యక్షతన మెదక్ కలెక్టరెట్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా రెడ్డి హాజరై మాట్లాడారు. సింగూరు ప్రాజెక్ట్ రిపేర్ పేరుతో నీళ్లు ఇవ్వకుంటే క్రాప్ హాలీడ్ ప్రకటించి రైతులకు ఎకరానికి రూ 25వేల పరిహారం ఇవ్వాలని సునీతా రెడ్డి డిమాండ్ చేశారు. గత పదేళ్లలో కెసిఆర్ నాయకత్వంలో ఏ రోజు రైతులు రోడ్డు ఎక్కలేదని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రోడ్లెక్కి ఆందోళన చేసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.సింగూర్ జలాలను మెదక్ జిల్లా కే కేటాయించింది కెసిఆర్ యేనన్నారు.కాంగ్రెస్ పార్టీ వచ్చింది.. రైతులకు కష్టాలు తెచ్చిందని ఏద్దేవా చేశారు.

సింగూర్ నుంచి వ్యవసాయానికి నీళ్లు ఇవ్వాలని జీవో ఉంది. కానీ దానిని అమలు చేయడం లేదని ఆరోపించారు. సింగూర్ ప్రాజెక్ట్ పగుళ్ళపై నీటిరంగ నిపుణులు రెండేండ్ల క్రితం చెప్పిన ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.నీళ్లు ఇవ్వకుంటే యాసంగిలో పంటలు వేస్తె ఎండిపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.యాసంగి కోసం రైతులు నార్లు పోసుకున్నారు.. కొందరు రైతులు నాట్లు కూడా వేసుకున్నారని గుర్తుచేశారు.



ఇప్పుడేమో నీళ్లు ఇవ్వం అని అధికారులు చెప్పడం దారుణమన్నారు.మెదక్ పాలకులు రైతులపై కక్ష్య సాధింపు చర్యలు చేపడుతున్నరన్నారు .రైతులు వేసిన పంటలు ఎండిపోయే పరిస్తితి ఉందన్నారు.

ప్రభుత్వం క్రాఫ్ హాలీడ్ ప్రకటించి రైతులకు ఎకరాకు రూ 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సీఎం కు తెలిసేలా రైతులంతా పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టాలన్నారు.పంటలు వేసుకున్న రైతులకే ప్రభుత్వం రైతు భరోసా ఇస్తమనటం దారుణమన్నారు. రైతులకు ఇచ్చే బోనస్ ఎగ్గొడుతుందన్నారు. రైతుల విషయం స్థానిక ఎమ్మెల్యే కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.రైతులకు 12 గంటల కరెంట్ మాత్రమే ఇస్తున్నారని, 24 గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.వేసవిలో తాగునిటీ ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. Lమిషన్ భగీరథ ద్వారా కెసిఆర్ ఇంటింటికి తాగునీరు ఇచ్చారని గుర్తుచేశారు.జిల్లా అధికారులు రైతులను పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు దిక్కులేదన్నారు.సింగూర్ నీళ్లు ఘనపూర్ ఆయకట్టు కింద రైతులకు నీళ్లు ఇవ్వాలని,





లేదంటే క్రాఫ్ హాలీడ్ ప్రకటించి రైతులకు ఎకరాకు రూ 25వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.సింగూర్ జలాలు మెదక్ జిల్లా హక్కు అన్నారు.కృష్ణ జలాలను ఆంధ్ర ప్రాంతానికి అప్పనంగా అప్పగించేందుకు సీఎం కుట్ర చేస్తున్నారని విమర్శించారు. సింగూరు నీళ్ల విషయంలో ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు.

నీటిరంగ నిపుణులు చెప్పినట్లు రెండేళ్ల క్రితం రిపేర్ చేస్తే రైతులకు ఇబ్బంది జరిగేది కాదన్నారు.నీళ్లు ఇవ్వకుంటే 40 వేల ఎకరాలు బీడు భూములుగా మారే దుస్థితి ఉందన్నారు.స్థానిక ఎమ్మెల్యే సింగూర్ నీళ్ల విషయంలో మాట్లాడుతలేడని ప్రశ్నించారు. నీళ్లు ఇవ్వలేమని కలెక్టర్ చెబుతున్నారని,నష్టపరిహారం ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే సీఎం ను కలిసి రైతులకు పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు.రైతులు యూరియా కోసం చెప్పులు పెడుతున్నారన్నారు. యాప్ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. అవగాహన లేని వ్యక్తులు సీఎం గా, ఎమ్మెల్యే గా ఉంటే రాష్టం సర్వనాశనం అవుతుందన్నారు.ఎమ్మెల్యే బిఆర్ఎస్ బలపరిచి గెలిచిన సర్పంచ్ లకు కండువా కప్పుకున్నారని ఆరోపించారు. రైతులకు నీళ్ల కోసం సీఎం కు పోస్టు కార్డు రాస్తామన్నారు.

రైతుల కష్టాలు తెలియని వాళ్ళు రాజ్యమేళుతున్నారని వాపోయారు.ఇసుక దందాలు చేస్తూ రైతులను పట్టించుకోవడంలేదన్నారు. యువతకు ఇచ్చినా జాబ్ క్యాలెండర్ ఏమైంది. జాబ్ లు అడిగితె నిరుద్యోగులను లాటిచార్జీ లు చేస్తున్నారన్నారు.ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదన్నారు.సీఎం కు తెలిసేలా రైతులంతా పోస్ట్ కార్డులు రాయాలని పిలుపునిచ్చారు.సింగూరు ప్రాజెక్ట్ రిపేర్ అయ్యే రెండేళ్ల వరకు రైతులు ఆగం అవుతారన్నారు.సింగూర్ నీళ్ల విషయంపై స్థానిక ఎమ్మెల్యే ఎప్పుడైనా సీఎం రివ్యూ చేసిండ్రాఅని ప్రశ్నించారు.

రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వకుంటే పెద్దఎత్తున పోరాటం చేస్తామన్నారు. రేవంత్ సర్కార్ లో అన్ని వర్గాలు అసంతృప్తి తో ఉన్నాయన్నారుఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీ నెరవేర్చడం లేదని ఆరోపించారు.అనంతరం ధర్నా నుంచి కలెక్టరెట్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కంటా రెడ్డి తిరుపతి రెడ్డి, జడ్పి మాజీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తాడేపు సోములు,మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్ సీనియర్ నాయకులు ఏకే. రమేష్ చందర్ రావ్, అంజగౌడ్, కిష్టయ్య, మామిళ్ళ ఆంజనేయులు, ఫాజిల్, జుబేర్, లింగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.









# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క
- పనుల ప్రగతిపై వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్ష





**సంగారెడ్డి, జనవరి 12(సిరిన్యూస్):** తెలంగాణ సమాజం ప్రపంచంతో పోటీపడే విధంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. సోమవారం డిప్యూటీ సీఎం, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తదితరులతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనుల ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ ప్రావీణ్య అదనపు కలెక్టర్లు పాండు, మాధురి, రెవిన్యూ డివిజినల్ అధికారి రాజేందర్, డిఇఓ వెంకటేశ్వర్లు , టీజీ ఈ డబ్ల్యూ ఐ డి సి డిప్యూటీ ఈ ఈ రాజు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక్కో జిల్లా వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాల స్థితిగతుల గురించి డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏ వేదికలైనా కూడా తెలంగాణ ప్రాంత విద్యార్థులు ప్రతిభా, పాటవాలను ప్రదర్శించి ఉజ్వల భవిష్యత్తు పొందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను మంజూరు చేసిందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యా బోధన, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, అన్ని రకాల మౌలిక సదుపాయాలతో ఈ విద్యా సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీ.సీ., మైనార్టీ అనే విభజన రేఖలను చెరిపివేస్తూ, అన్ని వర్గాల వారు ఒకే చోట నాణ్యతతో కూడిన విద్యా వసతి పొందేలా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వీటి నిర్మాణాలు త్వరితగతిన జరిగేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. తక్షణమే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని, ఎక్కడైనా భూసేకరణ సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని దిశానిర్దేశం చేశారు. పనులు ప్రారంభమైన జిల్లాలలో క్రమం తప్పకుండా పనుల ప్రగతిని క్షేత్రస్థాయి సందర్శన ద్వారా పర్యవేక్షించాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు నిధులు సిద్ధంగా ఉన్నాయని, మైల్ స్టోన్ ప్రకారం పనులు జరుగుతూ, నిర్దేశిత గడువు లోపు పూర్తయ్యేలా మిషన్ మోడ్ లో కృషి చేయాలన్నారు.ఈ సమీకృత విద్యా సంస్థల నిర్మాణాలు నాణ్యతతో, నిర్దేశిత ప్రమాణాల మేరకు పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున సకాలంలో వీటి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎక్కడైనా స్థల సేకరణ విషయమై ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, వాటిని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూర య్యాయన్నారు. అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండలం బస్వాపూర్ లో పాఠశాల పనులు కొనసాగు తున్నాయని, నారాయణఖేడ్, పటాన్చెరు నియోజకవర్గాలలో అగ్రిమెంట్ స్టేజీలో ఉన్నట్లు తెలిపారు.

## వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**పెద్ద శంకరంపేట, జనవరి 12 (సిరి న్యూస్) :** స్వామి వివేకానంద స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలోసోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన యువజనోత్సవ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో కలిసి పాల్గొన్న కలెక్టర్, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, యువత స్వామి వివేకానందుడి బోధనలు, దార్శనికతను తమ జీవితంలో అమలు చేయాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని అన్నారు.జాతీయ సమైక్యత, మత సామరస్యం, సోదరభావం వంటి స్వామి వివేకానంద ఆశయాలను యువతలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. యువతలోని ప్రతిభను వెలికితీసి, మానవత్వానికి సేవ చేయాలనే భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో షాకీర్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ప్రజల చెంతకే ప్రజావాణి

- కలెక్టర్ రాహుల్ రాజ్

**పెద్ద శంకరంపేట, జనవరి 12 (సిరి న్యూస్) :** ప్రజా సమస్యలకు వేగంగా పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రజల చెంతకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజల దూరాభారాలను తగ్గించి, సమస్య ను అక్కడికక్కడే పరిష్కరించడమే ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం పెద్ద శంకరంపేట మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో కలెక్టర్‌కు అందజేశారు. అందిన దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, తగిన చర్యల కోసం సంబంధిత మండల స్థాయి అధికారులకు పంపిం చారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి హాజరై ప్రజల సమస్యలను నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో షాకీర్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొ న్నారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కారం చూపిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. పెద్ద శంకరంపేట మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలి.



## మెదక్ జిల్లా కలెకర్ కు పెద్ద శంకరంపేట నాయకుల వినతులు

పెద్ద శంకరంపేట మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో విలీనం చేయాలని వివిధ పార్టీలకు చెందిన నాయకులు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం పెద్ద శంకరంపేట మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈ మేరకు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. భౌగోళికంగా, పరిపాలనా పరంగా సంగారెడ్డి జిల్లా మరింత సమీపంగా ఉండటంతో పాటు రవాణా, విద్య, వైద్య సేవలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుత జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందువల్ల పెద్ద శంకరంపేట మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మండలంలో పబ్లిక్ లైబ్రరీ భవనం శిథిలావస్థకు చేరిందని, తక్షణమే మరమ్మతులు చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.. గ్రామాల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో రైతులు, విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు, కల్వర్టులు, వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.వినతులను పరిశీలించిన కలెక్టర్, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.





# స్నేహ పూర్వక ఆటలే.. క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయి

- క్రీడోత్సవాల ముగింపులో సిజిఆర్ కు ప్రశంసలు
- గ్రామాలలో యువకులు ముందుకు వస్తే ఆటస్థలాలు ఏర్పాటు
- గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతి బహూకరణ
- క్రీడోత్సవాలను తిలకించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హనుమంత్ రెడ్డి

**గుమ్మడిదల జనవరి 12 (సిరి న్యూస్) :**క్రీడలు విద్యార్థులు, యువకులలో శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా క్రమశిక్షణ, సహకారం, సహనశీలత, నాయకత్వ లక్షణాలను కూడా పెంపొందిస్తాయని రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హనుమంత్ రెడ్డి తెలిపారు. సి జి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కొనసాగిన రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీల్లో వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎవరిని కూడా ఓడించే ప్రయత్నం చేయకూడదు క్రీడల్లో మాత్రం గెలుపు కోసం ప్రయత్నం చేయాలని యువతకు సూచించారు. క్రీడలు అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. సంకల్పం బలంగా ఉంటే విజయం మీ వెంటే ఉంటుందన్నారు. ఇలాంటి రాష్ట్రస్థాయి క్రీడలను నిర్వహించినందుకు సి జి ఆర్ ట్రస్ట్ ను ఆయన అభినందించారు.



## యువత ముందుకు వస్తే గ్రామాలలో ఆటసలాలు ఏర్పాటు ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

గ్రామంలో యువత ముందుకు వస్తే కబడ్డీ వాలీబాల్ ఆట స్థలాలను ఏర్పాటు చేయడానికి సిజిఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. వచ్చే సంవత్సరం మహిళల కోసం క్రీడోత్సవాలను కూడా నిర్వహిస్తామన్నారు. ప్రతి గ్రామంలో యువతను ప్రోత్సహించడానికి క్రీడోత్సవాలను ప్రతి ఒక్కరు నిర్వహించాలని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి, యువకులు విజేతలే విజయం సాధించినవారిని అభినందిస్తున్నాను. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ఎస్సై లక్ష్మీ కాంత్ రెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వెంకటేశం గౌడ్, సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకుడు పొన్నాల శ్రీనివాసరెడ్డి , చెన్నం శెట్టి సూర్యనారాయణ, దేవేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు ఎలుక కృష్ణ, రవీందర్,బుచ్చ గారి చంద్రారెడ్డి, కర్ణాకర్ గౌడ్, మందు భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతి

మూడు రోజులపాటు జరిగిన వాలీబాల్ కబడ్డీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదుతో పాటు మెమొంటోలను అందించారు. వాలీబాల్ పోటీలలో పదమ బహుమతి మైత్రి ఫౌండేషన్ గుమ్మడిదల, రెండవ బహుమతి ఇంద్రకరణ్ టీం గుమ్మడిదల, మూడో బహుమతి దాచారం టీం నాలుగో బహుమతి యాదవ సంఘం టీం గెలుపొందినారు. కబడ్డీ పోటీలలో పదమ బహుమతి అనంతారం సిఎన్ఆర్ టీం, రెండవ బహుమతి గుమ్మడిదల రైతు సంఘం, మూడో బహుమతి గుమ్మడిదల రెడ్డి సంఘం, నాలుగో బహుమతి తెలంగాణ పోలీస్ అకాడమీ క్రీడాకారులు కైవసం చేసుకున్నారు.

## క్రీడా పోటీలను తిలకించిన నర్సాపూర్ ఎమ్మెల్యే

గుమ్మడిదలలో జరుగుతున్న వాలీబాల్ కబడ్డీ క్రీడోత్సవాలను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తోపాటు పటాన్ చెరు డివిజన్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి తిలకించారు. సిజిఆర్ ట్రస్ట్ ఆహ్వానం మేరకు క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరైనారు.













# ఏది.. ఆనాటి సంక్రాంతి సంస్కృతి

## కల తప్పుతున్న సంక్రాంతి

### కనబడని గంగిరెద్దులు... కనుమరుగవుతున్న హరిదాసులు

**(సిరి న్యూస్, గుమ్మడిదల):** రంగురంగుల హరివిల్లులతో తీర్చిదిద్దిన లోగిల్లు పసుపు కుంకుమలు వేసి పెట్టే గొబ్బెమ్మలు భోగి మంటలు గగిరి గంగిరెద్దుల విన్యాసాలు హరిదాసుల సంకీర్తనలు పిండి వంటలు, గుమగుమలాడే వాసనలతో సంక్రాంతి వచ్చిందంటే సందడే వేరు కానీ కాలం మారుతుంది. దూరంలో సంస్కృతి సంప్రదాయాలు నుమరుగవుతున్నాయి. నీటి తరం గంగిరెద్దులు హరిదాసులు అంటే అదేమిటి అని అడిగే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోయి ప్రత్యేక రెండు రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత సంక్రాంతి పండుగ అంటేనే తెలంగాణలో అనుకున్నంత ప్రాచీణ్యత లేకుండా పోతుంది. సంక్రాంతి పండుగ అంటేనే ఇది ఆంధ్ర పండుగ అని మనది దసరా పండుగ అన్న బేధాలు తీసుకు వస్తున్నారు. కానీ ఆ రోజులలో సంక్రాంతి పండుగ అంటేనే ప్రతి ఇంట మహిళలు రంగురంగుల ముగ్గులను వారం రోజులపాటు వేస్తూ ఆనందోత్సవాల మధ్య జరుగుకునేవారు. సంక్రాంతి వచ్చిందంటే చాలు పది రోజుల ముందు నుండి గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు వాటి మధ్య గొబ్బెమ్మలు వేసి పచ్చటి పల్లెలలో సంబరం వెల్లి విసురుతుండేది. వేరే ప్రాంతాల్లోని బంధువులందరూ ఒకచోటకు చేరి ఆనందంగా గడిపేవారు. ఇదంతా ఒకప్పటి మాట కాలానుగుణంగా పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆధునిక యుగంలో హడావిడి జీవనం లో సంస్కృతి సంప్రదాయాలు ఆదరణ కోల్పోతున్నాయి.



#### ఆనాటి సంక్రాంతి సంబరం ఏది

ఆనాడు సంక్రాంతి సమీపిస్తున్న సమయంలో వీధిలో గంగిరెద్దులు కనిపించడం హరిత సంకీర్తనలు వినిపించడం ఉండేది. ప్రస్తుత యుగంలో వాటి ఆదరణ లేకుండా పోయింది. రాను రాను కులవృత్తులను నమ్ముకున్న కుటుంబాలు లేకుండా పోయినాయి. కుల వృత్తులను నమ్ముకుంటే పూట కూడా గడవడం లేదు అంటూ పండుగ సమయంలో ఈ ఇల్లు తిరిగే సంప్రదాయానికి వారు సైతం స్వస్తి పలుకుతున్నారు. అప్పట్లో హరిదాసులు వచ్చిదంటే ఇంటికి తోచిన విధంగా బియ్యం, డబ్బులు ఇచ్చేవారు ప్రస్తుత సమయంలో వారిని పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రస్తుతం పండుగల సమయంలో ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసేవారు ప్రస్తుతం మొక్కుబడిగానే సాగుతుంది. గుమగుమలాడే వాసనతో ఇండ్లలో తయారు చేసిన పిండి వంటలు వారం రోజుల ముందు నుంచి రెడీ చేసేవారు కానీ రెడీమేడ్ వంటలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుత బంధు వులు మధ్య ఆప్యాయతలు దూరమవుతున్నాయి. నెట్వర్క్ సపోర్ట్ తో ఇంటర్నెట్లో కబుర్లు చెప్పుకోవడం వాట్సఅప్ ద్వారా చాటింగ్ చేసుకోవడానికి పరిమితం అవుతున్నారు.

#### భోగి పండ్ల అంటేనే తెలియని పరిస్థితి

సంక్రాంతి పండుగ వస్తుందంటే చాలు చిన్న పిల్లలకు భోగి పండుగ రోజు భోగి పండ్లు వేయాలని సాంస్కృతి సంప్రదాయం ఉండేది కానీ ప్రస్తుతం ఆ సంప్రదాయంని మర్చిపోయారు. చిన్నపిల్లలకు భోగి పండ్లు వెయ్యాలనే పద్ధతి ప్రస్తుత యుగంలో ఎవరికి తెలియకుండా పోయింది. ఆనాటి మనుషులు చెప్పిన నేటి తరా ల వారు అదేమిటిలే అని కొట్టి పారేస్తున్నారు. మూడు రోజుల సంక్రాంతి పండుగను ఒకే రోజులో చేసుకుంటున్నారు.



# రేగిపళ్లు.. పోషకాలు మెండు

**రేగి పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే ఎవరైనా వదిలిపెట్టరని ప్రభుత్వ ఆయుష్ వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శీతాకాలంలో మాత్రమే దొరికే రేగి పండు ఆరోగ్యానికి చాలా మంచిదని పెద్దలు చెబుతుంటారు. తిపి, పులుపు కలగలిపిన రుచితో ఉండే ఈ పండులో పోషక విలువలు మెండుగా ఉంటాయి. ఎన్నో వేల సంవత్సరాలుగా రేగి పండ్లను ఆయుర్వేద చికిత్సల్లో ఉపయోగిస్తున్నారు. శీతాకాలంలో తప్పకుండా ప్రతి రోజూ రేగి పండ్లను తినడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయట. అవేంటో తెలిస్తే ఈ పండ్లు శీతాకాలంలో మాత్రమే కాకుండా అన్ని సీజన్లలో దొరికితే బాగుండు అనుకుంటారు.రేగిపండులో పోషక విలువలు 100 గ్రాములకు క్యాలరీలు 79 గ్రాముల క్యాలరీలు ఉంటాయన్నారు. విటమిన్ సి 69 శాతం, ఫైబర్ 4 గ్రాములు, ఐరన్ 1.8 మిల్లి గ్రాములు, పోటాషియం 250 మిల్లి గ్రాములు, కార్బొహైడ్రేట్లు 20 గ్రాములు ఉంటుందన్నారు. రోజూ కొన్ని రేగు పండ్లను తినడం వల్ల లాభాలు ఈ క్రింది విధంగా ఉంటాయని వివరించారు.**

- **రేగి పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు అమోఘం**
- **ప్రభుత్వ ఆయుష్ వైద్య అధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్**

**మనోహరాబాద్, జనవరి 12. సిరి న్యూస్) :** రోగనిరోధక శక్తిని పెంచుతుంది రేగిపండు విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు అధికంగా కలిగి ఉంటుంది. ఇది శరీరాన్ని వైరస్లు, బాక్టీరియా వంటి హానికరమైన సూక్ష్మ జీవుల నుంచి రక్షిస్తుంది. శీతాకాలంలో ప్రతి రోజూ కొన్ని రేగుపండ్లను తినడం వల్ల సీజనల్ జలుబు, దగ్గు వంటి ఇతర ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ రేగి పండులో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. ప్రతి రోజూ రేగి పండ్లను తినడం జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ముఖ్యంగా జీర్ణాశయ సమస్యలు ఉన్నవారు రేగిపండును తీసుకుంటే జీర్ణ వ్యవస్థ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రక్తహీనతను (అనీమియా) నివారిస్తుంది.. రేగిపండులో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది హీమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. ఫలితంగా రక్తహీనత తగ్గుతుంది. అనీమియా సమస్యలతో బాధపడేవారు కొన్ని రేగిపండ్లను రోజూ తీసుకుంటే రక్తహీనత సమస్యను తగ్గించుకోవచ్చు.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రేగిపండులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని పాడవకుండా కాపాడుతాయి.ముడతలు , మచ్చలు తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో లభించే విటమిన్ సి చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది చర్మాన్ని గ్లొయింగ్‌గా మార్చుతుంది. సౌందర్యం కోసం రేగిపండును ఫేస్ ప్యాక్ లాగా కూడా ఉపయోగిస్తారు.గుండె ఆరోగ్యానికి మంచిది.. రేగిపండులో ఉన్న పోటాషియం , యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది రక్తపోటు నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండెకు హానికరమైన కోలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి దీర్ఘకాలిక గుండె సమస్యలను నివారిస్తుంది.గుండె సంబంధిత వ్యాధులు నివారించడానికి ప్రతి రోజూ రెండు లేదా మూడు రేగి పండ్లను తినడం మంచిది. నిద్రలేమిని తగ్గిస్తుంది. రేగిపండు సెడేటివ్ లక్షణాలు కలిగి ఉంది. ఇది ఆందోళన ను తగ్గిస్తుంది. నిద్రలేమి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. రాత్రిపూట రేగిపండుతో తయారుచేసిన టీ తాగడం వల్ల శరీరాన్ని సడలించడానికి సహాయపడుతుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రేగిపండులో సహజసిద్ధమైన చక్కెరలు తక్కువగా ఉంటాయి. ఇది మధుమేహం ఉన్నవారికి మంచి ఆహారం. ఫైటోకెమికల్స్ వల్ల రక్తంలో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు రేగిపండును తగిన పరిమాణంలో తీసుకోవచ్చు.

### బరువు తగేందుకు సహాయపడుతుంది

రేగిపండులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి , ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపుని తేలికగా,తృప్తిగా ఉంచుతుంది. అతిగా తినడం తగ్గిస్తుంది, తద్వారా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. వెయిట్ లాస్ చేయాలనుకునేవారు రేగిపండును స్నాక్‌గా తీసుకోవచ్చు.యాంటీక్యాన్సర్ లక్షణాలు కలిగి ఉంది. రేగిపండులో యాంటీక్యాన్సర్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని నియంత్రిస్తాయి . ప్రత్యేకంగా బ్రెస్ట్ క్యాన్సర్ , లివర్ క్యాన్సర్ ముప్పును తగ్గించగలవు.

### ఎముకల బలాన్ని పెంచుతుంది.

రేగిపండులో కేల్షియం, ఫాస్పరస్, మ్యాగ్నీషియం ఉన్నాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సమస్యలను నివారిస్తాయి.

### శరీర శక్తిని పెంచుతుంది

రేగిపండులో సహజసిద్ధమైన చక్కెరలు , బి విటమిన్లు ఉన్నాయి.ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి.రేగిపండును ఎనర్జీ బూస్టర్గా తీసుకోవచ్చు.



# ప్రజావాణి ఫిర్యాదులకు తక్షణ చర్యలు

- **ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు**

**మెదక్ జనవరి 12 (సిరి న్యూస్) :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు గారికి నేరుగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ఇన్‌స్పెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్ఓలతో ఫోన్‌లో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని పిలుపునిచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.



# నేటి తరానికి వివేకానందుని జీవితం ఆదర్శప్రాయం



- స్వదేశీ జాగరణ్ మంచ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నారాయణ గుప్త



**మెదక్ జనవరి 12 (సిరిన్యూస్) :** నేటి యువతరం స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని స్వదేశీ జాగరణ్ మంచ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నారాయణ గుప్త పేర్కొన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఆచార్ జేయి ఐఐటీ అకాడమీ మెదక్ జిల్లాలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా సీనియర్ అడ్వకేట్ సుభాష్ చంద్ర గౌడ్, కిరాణా వర్తక సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీపతి, సంపర్క్ విబాగ్ మధుసూదన్, సీనియర్ ఐఐటి ఫ్యాకల్టీ, అకాడమీ డైరెక్టర్ ప్రవీణ్ రాజు, సీనియర్ ఐఐటి ఫ్యాకల్టీ శ్రీకాంత్, విద్యార్థులు, పేరెంట్స్ మరియు పలువురు పాల్గొని మాట్లాడారు. మెదక్ జిల్లా సీనియర్ అడ్వకేట్ సుభాష్ గౌడ్ మాట్లాడుతూ వివేకానందుని యొక్క వాల్యూస్ నేటి తరానికి ఎంతో అవసరం అని, ఐఐటీ, నీట్ లాంటి జాతీయస్థాయి పరీక్షలకు ప్రిపేర్ అయ్యేటప్పుడు ఫాస్ట్ రీడింగ్, ఫాస్ట్ అండర్స్టాండింగ్, ఫాస్ట్ రెస్పాన్స్ అనే మూడు సూత్రాలను, వాటి వల్ల కలిగే ప్రయోజనాలని స్టూడెంట్స్ కు ఎంతో ఉపయోగ పడుతా యాన్నారు. కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి మాట్లాడుతూ స్వామి వివేకానంద గారు విద్యార్థి జీవితంలో క్యారెక్టర్ బిల్డింగ్, వ్యక్తిత్వ వికాసం ఎలా ఉండాలి, దానివల్ల విద్యార్థులు దేశ సంపదగా ఎలా మారుతారు అని విద్యార్థులతో చెప్పడం జరిగిందన్నారు. స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా అధ్యక్షులు నారాయణ గుప్తా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు జ్ఞానాన్ని ఆర్జించే సమయంలో గురువుల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ తీసుకుంటూ మనసా, వాచా, కర్మణా వాళ్ళ యొక్క ప్రయత్నాన్ని నిరంతరంగా చేస్తూ ఉంటే ఆశించిన ఫలితాలు తప్పక విద్యార్థి లోకానికి అందుతాయని సూచించారు. అకాడమీ డైరెక్టర్ ప్రవీణ్ రాజు మాట్లాడుతూ వివేకానంద గారి జీవిత విశేషాలను వివరిస్తూ, విద్యార్థి జీవితంలో అతనికి ఉన్న ఏకసంతాగ్రహితనం, స్వామి వివేకానంద గారికి ఉన్న ఆలోచన విధానం, విషయాలను అర్థం చేసుకునే పరిజ్ఞానం, దేశాన్ని ఏ రకంగా ముందుకు నడిపించాలి, దాని కోసం యువత ఏ విధంగా ముందుకు నడవాలి, బలమైన దేశం నిర్మాణం కావాలి అంటే అది నేటి యువతరం పైనే ఆధారపడి ఉందని విద్యార్థులతో చెప్పడం జరిగింది. అనంతరం స్వామీజీ జీవిత విశేషాల గురించి వేదికపై మాట్లాడిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి



- గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్

**చిన్నశంకరంపేట, జనవరి 12 (సిరి న్యూస్) :** స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ కోరారు. సోమవారం మండలంలోని చందంపేట గ్రామ సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన సిసి కెమెరాలతో పాటు గతంలో నిర్వహించి మూసివేయబడ్డ లైబ్రరీ నూతన ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ స్వామి వివేకానంద అందించిన స్ఫూర్తితో యువత సర్పంచు తోడుగా నిలవాలని కోరారు. ముత్యాల చందంపేట గా పేరున్న గ్రామాన్ని ముత్యం లాంటి గ్రామంగా తీర్చిదిద్దడంలో గ్రామస్తులు ముందుకు సాగాలన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమ సహకారంతో ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. నూతనంగా ప్రారంభించిన గ్రామ గ్రంథాలయాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తనవంతుగా రెండువేల విలువ చేసే పుస్తకాలను అందించనున్నట్లు తెలిపారు. గ్రామంలో ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి పద్మ, ఉప సర్పంచ్ నర్సింహులు, జర్నలిస్టు వీరేశం, మాజీ సర్పంచ్ రమేష్, గ్రామ పెద్దలు బలరాం, శ్రీనివాస్, దత్తు ప్రకాష్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, విద్యార్థులకు నోట్ బుక్స్, డిక్షనరీలను అందించారు.



# తూప్రాన్ మున్సిపల్ ఓటర్ తుది జాబితా విడుదల



**తూప్రాన్ జనవరి 12 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ 16 వార్డులకు సంబంధించి ఓటర్ తుది జాబితాను సోమవారం రోజు తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి విడుదల చేశారు గతంలో ఉన్న ఓటర్లు సంఖ్య 20.427 మంది కాగా గ్రామాలకు చెందిన 168 మంది ఓట్లను తొలగించడం జరిగిందని ప్రస్తుతం 16 వార్డులలో ఉన్న ఓటర్ల సంఖ్య 20.259 ఇప్పుడు విడుదల చేసిన జాబితాలో ఉన్నటువంటి ఓటర్లు వార్డుల వారిగా వివరాలను నోటీస్ బోర్డులో పొందపరచామని ఓటర్లు తమ పేర్లను తుది జాబితాలో పరిశీలించుకోగలరని తొందరలోనే వార్డుల వారి రిజర్వేషన్లను అధికారికంగా వెల్లడిస్తామని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది

## యువత స్వామీ వివేకానంద జీవితాన్ని
# ఆదర్శంగా తీసుకుని పయనించాలి



**నార్సింగి, జనవరి 12 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వామి వివేకానంద జయంతి ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించి వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్న సందేశాన్ని ఇచ్చిందని అన్నారు. యువత స్వామీ వివేకానంద చూపిన మార్గంలో కలిసి కట్టుగా పయనించి దేశ అభ్యున్నతికి పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కండ కార్యవాహక్ కొన్యాల సోమరాజు, శిశు మందిర్ ప్రధాన ఉపాధ్యాయుడు బాబా, యువజన సంఘాల నాయకులు పోచయ్య, అమర్, సతీష్, రమేష్, మల్లేశం, రాజు, నరేష్, సత్య పాల్ రెడ్డి, దాసు, బాలరాజు, సాయిరాం, సంతోష్, శ్రీనివాస్, బిక్షపతి, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జీరో విద్యుత్తు బిల్లు పొందుతున్న
# లబ్ధిదారులకు అభినందన లేఖల పంపిణీ



**మనోహరాబాద్, జనవరి 12. సిరి న్యూస్) :** ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల లో భాగంగా గృహలక్ష్మి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటుకు పొందుతున్న లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన అభినందన లేఖలను లబ్ధిదారులకు, ఉచిత వ్యవసాయ విద్యుత్ పొందే రైతులైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు మండల విద్యుత్ ఏ ఈ రాజకుమార్ తెలిపారు. సోమవారం ఈ లేఖలను ఇంటింటికి లబ్ధిదారులకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఉచిత విద్యుత్ జీరో బిల్లు సద్వినియోగం చేసుకుంటున్న లబ్ధిదారులు పిల్లల చదువుల కోసం, ఆరోగ్యం కోసం, కుటుంబ అవసరాల కోసం ఉపయోగించుకోవాలని లబ్ధిదారులకు వివరిస్తున్నామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా మండలంలో 4956 మంది లబ్ధిదారులు జీరో విద్యుత్తు సదుపాయం పొందుతున్నారన్నారు. అలాగే 3565 మంది రైతులు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పొందుతున్నారని ఏఈ రాజకుమార్ తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఏఈ తో పాటు సబ్ ఇంజనీర్ ఆనంద్, ఎఫ్ఎం శ్రీశైలం, సిబ్బంది పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



**మెదక్ జనవరి 12 (సిరిన్యూస్) :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. సోమవారం సాయంత్రం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి సిఎస్ రామకృష్ణారావు హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. జిల్లాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. అంతకుముందు సిఎస్ రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో పాల్గొనబోయే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. తగినంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేరో పరిశీలన చేసుకోవాలని సూచించారు. తగినంత సిబ్బంది, సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిడ్డంగా అమలయ్యేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లాల వారీగా కలెక్టర్లను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫోటో ఎలక్టరోల్స్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల వివరాలను సిఎస్ కు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ లు పాల్గొన్నారు. విసి అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హోదాలవారీగా ఎన్నికల సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాధికారి విజయ,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# వేరువేరుగాగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



**చిన్నశంకరంపేట, జనవరి 12 (సిరి న్యూస్) :** చిన్న శంకరం పేట మండల కేంద్రంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సర్పంచి చంద్రశేఖర్, బిజెపి మండల అధ్యక్షులు వార్డు సభ్యులు రాజులు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడని యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని భారత దేశ సనాతన ధర్మాన్ని దేశ నలుమూలల తన ప్రసంగం ద్వారా ప్రచారం చేసి భారతీయుల ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహా గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని వారు కొనియాడారు, స్వామి వివేకానంద జయంతిని కేంద్ర ప్రభుత్వం యువజన దినోత్సవం గా ప్రకటించడం చాలా అభినందనీయమని వారన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ భానుప్రసాద్ వార్డు సభ్యులు రాజు, గోపాల్, ఎల్లం, కిష్టయ్య, నిద్రబోయిన స్వామి, బలరాం రెడ్డి, నర్సింలు, ఉపేందర్, వెంకన్న, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మాజీ సర్పంచ్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో...**

చిన్నశంకరంపేట మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కోరారు. తాను సర్పంచ్ అయినా వెంటనే ఐదేళ్ల క్రితం మొదటగా స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేసీ యువతలో స్ఫూర్తిని నింపానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జీవన్,ఆకుల శ్రీనివాస్, ఎలబోయిన బాబు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# మా కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి మనిషికి లాభం



**తూప్రాన్ జనవరి12 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పదో వార్డు వెంకటాపూర్ లో సోమవారం రోజు గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కు సంబంధించిన సర్టిఫికెట్లను విద్యుత్ వినియోగదారులకు అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు గృహ జ్యోతి పథకం అమలు కాని వారు ఎవరైనా ఉంటే తూప్రాన్ మున్సిపల్ ఆఫీసులో కరెంట్ బిల్లు రేషన్ కార్డు ఆధార్ కార్డు ప్రజాపాలన దరఖాస్తు రసీదు తీసుకువెళ్లి మున్సిపల్ ఆఫీసులో దరఖాస్తు చేసుకోవచ్చు ఉచిత విద్యుత్తు రానివారికి దరఖాస్తు చేసుకున్న తర్వాత అర్హులైన ప్రతి కుటుంబానికి ఉచిత విద్యుత్తు అమలు చేయడం జరుగుతుంది ఎవరు ఆందోళన చెదవలసిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని పేరున్న పార్టీ అన్ని పథకాలు గృహజ్యోతి ఉచిత బస్సు ప్రయాణం కొత్త రేషన్ కార్డులు కొత్త పింఛన్లు గ్యాస్ సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహాయ సహకారాలతో కాంగ్రెస్ పార్టీ తరపున మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ ఏ ఎల్ ఎం జీవన్ గృహజ్యోతి లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు

# నర్సాపూర్ పట్టణ ఓటర్ల తుది జాబితా



**నర్సాపూర్ జనవరి 12 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికలనోటిఫికేషన్ విడుదల అయిన సందర్భంగా నర్సాపూర్ పురపాలక సంఘంలో 15 వార్డులకు సంబంధించిన తుది ఓటర్ జాబితాను సోమవారం మున్సిపల్ కమీషనర్ బండ శ్రీరామ్ చరణ్ రెడ్డి కార్యాలయంలో ప్రచురించడం జరిగింది.ప్రకటలో తెలిపారు ఈ జాబితాలో మొత్తం ఓటర్లు 16,876 ఉండగా ఇందులో పురుషులు-8219 మహిళలు-8656 ఇతరులు 1 ఉన్నారు ఇట్టి ఓటరు జాబితాను ప్రజల సందర్శనార్థం మున్సిపల్ కార్యాలయము, రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయంలో నోటీసు బోర్డుపై ఉంచడం జరిగింది.అధికారులు తెలిపారు.. జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, సీనియర్ సహాయకులు శ్రీనివాస్ రావు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి





**మెదక్ జనవరి 12 (సిరిన్యూస్) :** సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజావాణి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ప్రజావాణి ఫిర్యాదులు భూభారతి 32 పెన్షన్ 02,ఇందిరమ్మ ఇల్లు 2,ఇతర సమస్యలపై 9 మొత్తం 44 దరఖాస్తుల స్వీకరించారు.వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.

# స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిద్దాం



- టేక్మాల్‌లో 163వ స్వామి వివేకానంద జయంతి వేడుకలు
- జిల్లా యువజన సంఘాల మాజీ అధ్యక్షులు భక్తుల వీరప్ప

**టేక్మాల్ డిసెంబర్ 12 (సిరి న్యూస్) :** స్వామీ వివేకానంద 163వ జయంతి సందర్భంగా సోమవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో నవ్య భారతి యువజన సంఘం, నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటీ భాస్కర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మెదక్ జిల్లా యువజన సంఘాల సమితి మాజీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, మండల ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు యువత హాజరై స్వామి వివేకానంద విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల ప్రజలకు యువతకు యువజన సంఘాల నాయకులకు స్వామి వివేకానంద 163 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా యువజన సంఘాల సమితి మాజీ అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ. నేటి యువత స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని ఆశయాలను కొనసాగించాలని అన్నారు. స్వామిజీ యువకులకు ఎప్పటికప్పుడు ప్రేరణ కలిగించి యువత సన్మార్గం వైపు నడిచేలా చేశారన్నారు. ఆ మహానీయుడు భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన గొప్ప మహానుభావుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఈ సందర్భంగా నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల కేంద్రంలో వివేకానందుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ప్రతి సంవత్సరం ఘనంగా ఆయన జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామి వివేకనంద అనేక రకాల వైఫల్యాల నడుమ బంది అయిన జీవితాన్ని సమున్నతమైన లక్ష్యం ఆశయం దిశగా ముందుకు నడిపించేందుకు యువతకు ఆయన ఒక ఆయుధాన్ని అందజేశారని అదే ధైర్యం సాహసం నిస్వార్థంగా నిర్భయంగా జీవించడం భయపడకుండా బ్రతకడమే దైవత్వం అని చాటి చెప్పారు. తనను తాము తెలుసుకోవడం ద్వారా మాత్రమే ఆ దైవత్వాన్ని ఆవిష్కరించడం సాధ్యమవుతుందని పిడికితనంతో వెనుక అడుగు వేస్తే సింహమైనా సరే తన సహజ లక్ష్యమైన ధీరత్వాన్ని కోల్పోతుందని పిరికితనంతో బతుకుతుందని తమ నిజస్వరూపాన్ని మరిచిపోతే నేటి యువత కూడా అలాగే బతకాల్సి వస్తుందని అందుకే స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఆయన ఆశయాలను కొనసాగించాలని వివేకానందుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటీ భాస్కర్, భోగం జయవర్ధన్, సుబేధర్ సురేష్, మహేందర్ రెడ్డి, ముదిగొని సాయిబాబా, మెరుగు బాలకృష్ణ, భోగం వెంకటేశం, గుమ్మడి లక్ష్మణ్, బోట్ల సత్యం, రాఖీ, వడ్ల ప్రసాద్, సుబేధర్ వెంకటేశం, మంగళి మాణిక్యం, నాయికోటి రాజు, బాజా గణేష్, వేణు, బాలాజీ, అనీష్ రెడ్డి, మధు, కోయిలకొండ దుర్గాప్రసాద్, మంగళి వెంకటేష్, తలారి అశోక్, కుమ్మరి సాయికృష్ణ, చింత అనిల్, భూమేష్, మోహన్, శివ, సత్యనారాయణ, బోయిని ప్రకాష్, వెంకటేష్, మహిపాల్, ప్రవీణ్,సాయి, కిషన్, దుర్గేష్, నవ్య భారతి యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం



**శివంపేట్ జనవరి 12 ( సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని కొంతన్ పల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి గ్రామ ప్రజలు అయ్యప్ప స్వామి భక్తులు శబరిమలై దేవాలయమునకు సోమవారం బయలుదేరారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు మరియు కొంతన్ పల్లి గ్రామ ప్రజలు తదితరులు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా మార్చుకుందాం



**వెల్దుర్తి, జనవరి 12 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం మెల్లూరు గ్రామంలోని ప్రజల్లో మార్పు తీసుకొచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చుకుందామని మెల్లూరు గ్రామం సర్పంచ్ రంగారెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం మెల్లూరు గ్రామంలో సోమవారం గ్రామసభ కార్యక్రమాన్ని చేపట్టారు. మన గ్రామం బాగుండాలని ప్రజలకు ఏలాంటి రోగాలు రాకుండా గ్రామంలో పరిశుభ్రత పాటించాలన్న సంకల్పంతో గ్రామంలో మద్యపాన నిషేధానికి తీర్మానం చేసుకున్నారు. గ్రామంలో ఎవరైనా ఏ కిరాణా దుకాణంలో కావచ్చు బెల్ట్ షాప్ లో కావచ్చు ఎట్టి పరిస్థితిలో మద్యపానం అమ్మడానికి వీల్లేదని అమ్మినచో జరిమానా విధిస్తామని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు అలాగే గ్రామస్తులు తీర్మానం చేశారు. గ్రామంలోని యువకులు కూడా సర్పంచ్ను ఆదర్శంగా తీసుకొని మేమున్నామంటూ చేయి చేయి కలుపుతున్నడం గమనార్హం. మండలంలో కెల్లా మన గ్రామం ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలంటే మనలో మార్పు రావాలని సర్పంచ్ పలువురికి సూచిస్తున్నారు. గ్రామంలో ప్రతి కాలనీల ప్రజలు వారి ఇంటి ముందు బురద నీరు రాకుండా పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు రావని సర్పంచి తెలిపారు. గ్రామంలో స్వచ్ఛభారత్ అలాగే వీధీ దీపాలు ఏర్పాటు అలాగే మద్యపాన నిషేధం కూడా అత్యంత ముఖ్యమైనది అని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం పేదలకు వరం

**కౌడిపల్లి జనవరి12 ( సిరి న్యూస్) :** కౌడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ భవనంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ గారు లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహజ్యోతి మాఫీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఎలక్ట్రికల్ ఏఈ అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు విద్యుత్ బిల్లుల మాఫీకి సంబంధించిన పత్రాలను చంద్రం కృష్ణ గౌడ్ గారు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ,ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహజ్యోతి పథకం ద్వారా పేద కుటుంబాలకు పెద్ద ఎత్తున ఉపశమనం కలుగుతుందని, ప్రతి అర్హుడైన లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకు చేరుతున్నాయనేందుకు హర్షం వ్యక్తం చేశారు. పాంపల్లి గ్రామంలో మాఫీ పత్రాల పంపిణీ ప్రభుత్వ అందించే గృహజ్యోతి మాపీ పత్రాలను సోమవారం లైన్మెన్ చంద్రకాంత్ పాంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఇంటింటా తిరిగి మాఫీ పత్రాలను అందజేశారు. ఆయన వెంట ఆపరేటర్ ఆసిఫ్ ఉన్నారు..



కార్యక్రమం లో విద్యుత్ ఏఈ యాదగిరి వార్డు సభ్యులు మక్బుల్, ప్రశాంత్ ,మురళి నాయక్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, లైన్మెన్ శివ, కారోబార్ ఎల్లం ,నాయకులు మల్లేశం, రాగుల, భూమయ్య పటేల్, వెంకటేశ్వరరావు, బచ్చలి నాగరాజు, కిషోర్ గౌడ్ ,శ్రీనివాస్ , జిక్కి,తదితరులు పాల్గొన్నారు.



# కామారం తండా లో స్వచ్ఛభారత్

**చిన్నశంకరంపేట, జనవరి 12 (సిరి న్యూస్) :** చిన్నశంకరంపేట మండలంలోని కామారం తండా సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ నాయక్ మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మన తండా పరిశుభ్రంగా ఉంటుందని, తాండ ప్రజలందరూ పరిశుభ్రతను పాటించి స్వచ్ఛ కామారం తండాలో భాగం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ విజయ పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత వార్డు మెంబర్లు వినోద్, మోహన్, సుభాష్‌నాయక్, శాంతి, సుశీల మరియు తాండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**కామారం తండా అంగన్వాడిలో అక్షర భ్యాసం**

కామారం తండా అంగన్వాడి స్కూల్లో అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కామారం తండా సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ నాయక్ మాట్లాడుతు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు పిల్లలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని చెప్పారు. ఈ ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, ఉపసర్పంచ్ విజయ, అంగన్వాడి టీచర్లు బానోత్ శాంతి, రమణి, గూగుల్లో శాంతి, ఆశ వర్కర్ శోభ, మరియు వార్డ్ మెంబర్లు మోహన్, సుభాష్, శాంతి, వినోద్, సుశీల, తదితరులు పాల్గొన్నారు

# ఎప్పుడు ఎన్నికలు వస్తే అప్పుడు ప్లాట్లు గుర్తుకొస్తాయా ?

- పేట బిఆర్ఎస్ నాయకులు



**సదాశివపేట. జనవరి 12. (సిరి న్యూస్)** :సదాశివపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు తూర్పు జగ్గారెడ్డి సదాశివపేట పర్యటనలో భాగంగా సిద్ధాపూర్ హౌసింగ్ బోర్ కాలనీ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి సంబంధించిన విషయాన్ని ప్రస్తావిస్తూ గతంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజలకు ఇళ్ల పట్టాలు అందించిన సంగతి వాటికి పొజిషన్ చూపించకుండా, నాంచిన సంగతి ప్రజలు మర్చిపోలేరన్నారు. అలాగే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఇళ్ల పట్టాలు గుర్తుకొస్తాయా, ఎన్నికల అనంతరం ఇళ్ల పట్టాలు గుర్తుకు రావా, బీద ప్రజలు గుర్తుకురారా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మీరు చేయలేని పని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న పూర్తి చేయకుండా ఎన్నికల వేళలో ఇళ్ల పట్టాలు ఇస్తానని చెప్పడం హాస్యాస్పదం ప్రజలు నవ్వుకుంటున్నారు. ప్రజలు చీదరించుకుంటున్నారు. అయినా మాకెందుకు మేము ఈ విధంగా ప్రజలను మభ్యపెడుతున్న ఉంటాం అనుకుంటే, మేమేం చేయలేం అని శివరాజ్ పాటిల్ అన్నారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అక్బర్ హుస్సేన్ మాట్లాడుతూ అమాయక మైనారిటీ ప్రజలను తమ వెంట తిప్పుకునే ప్రయత్నంలో భాగమే ఈ ప్లాట్ల పంపిణీ కార్యక్రమం అని, ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారు. ప్రజలు తగిన బుద్ధి చెప్తారని, బీద ప్రజల ఆశలను మీరు ఎన్నటికి కూడా నెరవేర్చలేవరన్నారు. మాజీ కో ఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య మాట్లాడుతూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే నాయకుడు చింతా ప్రభాకర్, ఆయనను విమర్శించే స్థాయి నీది కాదని ప్రజలకు ఇచ్చిన మాట కట్టుబడి ఉండే నాయకుడు చింతా ప్రభాకర్ అని, చింతా ప్రభాకర్ చేసిన అభివృద్ధిని చూస్తూ కూడా ఈ రకంగా మాట్లాడడం బుద్ధిహీనమైన పని అని అన్నారు. గతంలో మీరు ఇచ్చిన ప్లాట్లకు జిరాక్స్ సెంటర్లో వాళ్ళు జీవనం పొందారు. మళ్లీ ఇప్పుడు జిరాక్స్ సెంటర్లో వాళ్ళు జీవనం పొందుతున్నారు. కాబట్టి ఇలాంటి చౌకబారు కార్యక్రమాలను తీసుకురావద్దని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని, బి ఆర్ ఎస్ తీసుకొచ్చిన నిధులను వెనక్కు తీసుకొని ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చినటువంటి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ వెనక్కి తీసుకోవడం చాలా బాధాకరమని, టి యు ఎఫ్ ఐ డి సి నిధులను వెనక్కి తీసుకొని పేరు మార్చి కొత్త ప్రపోసల్స్ తీసుకోవడం పాత ప్రపోసల్స్ ని క్యాన్సిల్ చేయడం సరికాదని, వెంటనే ప్రభుత్వంతో మాట్లాడి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్, టి యు ఎఫ్ ఐ డి సి నిధులను యధావిధిగా పాత ప్రపోజల్స్ ని కొనసాగించేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, ముబిన్, మోహియోద్దీన్, నసీరుద్దీన్, సమీ, ఖాజా, మైనారిటీ అధ్యక్షుడు కామిల్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ డప్పు నర్సింలు, బరాడి శివ, అయ్యో ఖురేషి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, నాగుల విజయ్ కుమార్ , కుదూస్, మాజీ కౌన్సిలర్ ఆకుల శివకుమార్, సాతాని శ్రీశైలం , శ్రీనివాస్ , దిడిగే నాగేష్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో చెల్మెలకుంట శిఖం

- భూ ఆక్రమణను అడ్డుకోవాలని తహసీల్దార్ కు ఫిర్యాదు



**హత్నూర, జనవరి 12 (సిరి న్యూస్)** :కబ్జాలే లక్ష్యంగా ఆక్రమణలకు పాల్పడుతున్న భూ బకాసురుల ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోతుంది. అధికారుల అలసత్వాన్ని ఆసరాగా చేసుకొన్న కొందరు కబ్జాదారులు యధేచ్ఛగా భూమిని ఆక్రమించి పాగా వేస్తున్నారు.అసైన్ మెంట్ భూములే కాదు,చెరువు, కుంటల శిఖం భూములను సైతం అమాంతం మింగేస్తున్నారు.వారి కన్ను పడిందా ఇక అంతే రాత్రికి రాత్రే ఆ భూమి తాలూకు రూపురేఖలు మారిపోతాయి. భారీ యంత్రాలు ఉపయోగించి చదును చేసి కబ్జాకు దిగుతున్నారు.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన చెల్మెల కుంట శిఖం భూమి కబ్జా కోరల్లో చిక్కుకుందని,కబ్జా చెర నుండి కుంట శిఖాన్ని కాపాడాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం డిప్యూటీ తహశీల్దార్ కరుణాకర్ రావుకు ఫిర్యాదు చేశారు.కుంట శిఖానికి ఆనుకుని ఉన్న భూ యజమాని శిఖం భూమిని ఆక్రమించి చదును చేశాడని వారు ఆరోపించారు.శిఖం భూమి మీదుగా వేసిన మట్టి రోడ్డును నామరూపాల్లేకుండా జెసిబితో తవ్వేశాడని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.శిఖం భూమే గాకుండా కుంట కట్టను చీల్చి వేసి దాని గుండా కొత్తగా దారిని



సృష్టించాడని వారు చెప్పారు.ఎన్నో యేళ్ళ నుండి అక్కడ ఉన్న సమాధులను కూడా కూల్చివేశాడని వారు అధికారి దృష్టికి తీసుకెళ్లారు.శిఖం భూమిని కాపాడడంతో పాటు ధ్వంసమైన రోడ్డును,కుంట కట్టను పునర్నిర్మించాలని వారు కోరారు.ఆక్రమణ దారుడిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యే జీఎంఆర్

- జాతీయ స్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన తెలంగాణ జట్టు
- నాలుగో స్థానం సాధించిన జట్టు



**పటాన్ చెరు, జనవరి,12, (సిరి న్యూస్)**: జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 కబడ్డీ జూనియర్స్ పోటీలలో నాలుగో స్థానం సాధించిన తెలంగాణ జట్టుకు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పోటీలలో పాల్గొన్న జట్టు సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జట్టు జాతీయ స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి మెరుగైన ప్రదర్శనలతో జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్ చెరు ని తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, జట్టు మేనేజర్ పీ ఈ టీ సార గోపాల్ ముదిరాజ్, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**తూప్రాన్ జనవరి 12 సిరి న్యూస్** : తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో సోమవారం రోజు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు తూప్రాన్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ అల్లాపూర్ మాజీ కౌన్సిలర్ భగవాన్ రెడ్డి శ్రీశైలం గౌడ్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు గౌడ్ రవీందర్ గుప్తా ఆర్ ఐ నాగరాజు వెంకటేష్ శ్రీను యాదవ్ మహేష్ గౌడ్ నరసింహారెడ్డి నాయకులు అభిమానులు పాల్గొన్నారు తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వార్డులలో గ్రామాలలో వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినా వివేకానంద యూత్ యువకులు నాయకులు

## గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్‌లో చేరా



**మనోహరాబాద్, జనవరి 12. సిరి న్యూస్)** : గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండలంలోని ముప్పిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ కందల రాజనర్సింహ తెలిపారు. గడిచిన సర్పంచ్ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్ గా గెలుపొందిన రాజనర్సింహ సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, స్థానిక ఉపసర్పంచ్, మండల, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సింగిరాంరెడ్డిల ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే , నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో చేపట్టి అభివృద్ధి పనులపై మాజీ ఎమ్మెల్యేకు వివరించామన్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి దశలవారీగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ రాజనర్సింహ తెలిపారు. ఆయనతోపాటు పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# 96 కిలోల ఎండు గంజాయి పట్టివేత




- పేరు మోసిన నిందితుడి అరెస్ట్
- దీని విలువ 46 లక్షలు
- వివరాలు వెల్లడించిన ఆర్ సీ పురం డీ సీ పీ శ్రీనివాస్ కుమార్



**పటాన్ చెరు, జనవరి 12, (సిరి న్యూస్)** : పటాన్ చెరు పరిధిలో ఆదివారం మధ్యాహ్నం 46లక్షల విలువ చేసే 96కిలోల ఎండు గంజాయి ను పట్టుకున్నట్లు సైబరా బాద్ కమిషనర్ పరిధి ఆర్ సీ పురం డీ సీ పీ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. సోమ వారం సాయంత్రం పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతం నుండి మహారాష్ట్రకు అవుటర్ రింగ్ రోడ్ మార్గం ద్వారా గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు విశ్వస నీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు, మేడ్చల్ ఎస్ ఓ టీ బృందం, నిఘా వేసిందన్నారు. ఇందులో భాగంగా ముత్తంగి ఓ ఆర్ ఆర్ రోడ్డు వద్ద ప్రత్యేక పోలీస్ బృందం తనిఖీలు చేపట్టిందన్నారు. ఎన్ డీ పి ఎస్ చట్టం ప్రకారం అవసరమైన విధానాలను పాటిస్తూ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం రోజు సాయంత్రం సుమారు 16:45 గంటలకు ముత్తంగి టోల్ ప్లాజా సమీపంలో ముందుగా వచ్చిన సమాచారం ప్రకారం అనుమానాస్ప దంగా ఉన్న రెండు వాహనాలను పోలీసు బృందాలు అడ్డుకొని తనిఖీ చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. ఈ రెండు వాహనాలు కూడా మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ నంబర్లు కలిగి ఉన్నట్లు చెప్పారు. భారత్ బెంజ్ డీ సీ ఎం నెంబర్ ఏం ఎచ్ 13-AX-3771, ఇంకొటి హ్యూందాయ్ ఐ 20 కారు నెంబర్ ఏం ఎచ్-13-CS-6756 ఉన్నాయ న్నారు. వీటిని నేరస్థులను, వాహనాలను మధ్యవర్తుల సమక్షంలో తనిఖీ చేయగా, భారత్ బెంజ్ వాహనం నుండి 19 ప్యాకెట్ల ఎండు గంజాయి లబించగా వాటి బరువు 92 కిలోలుగా ఉన్నదన్నారు . అలాగే మార్కెట్లో దాని విలువ రూపాయలు 46 లక్షల వరకు ఉంటుందని వివరించారు. ఇందులో ప్రధాన నిందితుడుగా మహారాష్ట్ర తుల్జాపూర్ కు చెందిన సచిన్ గంగారం ను గుర్తించినట్లు చెప్పారు. ఇతనిపై గతంలో చాలా చోట్ల పోలీస్ కేసులు నమోదు అయి ఉన్నాయని చెప్పారు. అతనితో పాటు అదే రాష్ట్రానికి చెందిన మహేష్ రవీంద్రా, విజయ్ చౌహాన్ లను కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ ముగ్గురు నిందితులను అరెస్ట్ కూడా చేసినట్లు తెలిపారు. తమ విచారణలో నిందితులు గత కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతం నుండి గంజాయిని సేకరించి మహారాష్ట్రకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడైందన్నారు. గంజాయి అక్రమ రవాణాకు ఉపయోగించిన రెండు వాహనాలను స్వాధీనం చేసుకొన్నట్లు చెప్పారు. ఒడిశా లోని పరలాఖే ముడి ప్రాంతానికి చెందిన జాఫర్ అనే వ్యక్తి ఈ గంజాయిని నిందితులకు సరఫరా చేస్తున్నట్లు తేలిందన్నారు. ఈ గంజాయిని మహారాష్ట్ర లోని సోలాపూర్ కు చెందిన అజిత్ జన్తాప్ కు సరఫరా రవాణా చేస్తున్నట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన సైబరాబాద్, ఆర్ సీ పురం డివిజన్ అడిషనల్ డీ సీ పీ సీ ఎచ్ వై. శ్రీనివాస్ కుమార్ తో పాటు, పటాన్ చెరు ఎస్ ఎచ్ ఓ వినాయక్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బి. రాజు, ఎస్ ఓ టీ మేడ్చల్ ఇన్స్పెక్టర్ ఆర్. శ్యాంసుందర్ రెడ్డి. తో పాటు ఎస్ ఓ టీ మేడ్చల్ ఎస్ ఐ రామ్ నారాయణ, పటాన్ చెరు ఎస్. ఐ. పీ విధ్యా చరణ్ రెడ్డి, పటాన్ చెరు ఇంకో ఎస్ ఐ మహమ్మద్ ఆసిఫ్ అలీ, పటాన్ చెరు పోలీసు క్లైమ్ సిబ్బంది, ఎస్ ఓ టీ బృందం నిందితుల ను పట్టుకోవడం లో కృషి చేశారన్నారు. సైబరాబాద్ కమిషనర్ మేడ్చల్ ఎస్ ఓ టీ బృందాన్ని, పటాన్ చెరు సిబ్బందిని అభి నందించారని డీ సీ పీ శ్రీనివాస్ కుమార్ వివరించారు.

# నెరవేరుతున్న పేదల సొంతింటి కల



**నారాయణఖేడ్ జనవరి 12 (సిరి న్యూస్)** : సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో లబ్ధిదారు భగవాన్ రజియా బేగం భర్త ముజీబ్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో, ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. వారితో పాటు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు వాస్తవ రూపం దాలుస్తున్నా యన్నారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఖేడ్ నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూములు ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు మన నియోజకవర్గా నికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యా యని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.పేదల సొంతింటి కల నెరవేరుతుం దని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనూ పేద ప్రజల కోసం ఆలోచించి ఇంటి స్థలాన్ని కేటాయించి ఇంటిని కూడా నిర్మించడం జరి గిందని తెలిపారు. ఇప్పుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండ్లు లేని వారికి ఇంటి నిర్మాణం నిర్మించాలని ఇందిరమ్మ పేరుతో ఈ గృహ నిర్మాణాలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో నెరవేరుతున్న పేదల సొంతింటి కల అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు అంతర్గం రావిపాటిల్, గైరాన్ తాండ(యస్) వినోద్, ఉప సర్పంచ్ బిక్షపతి యాదవ్, మాజీ ఎంపీపీ రామచందర్, మాజీ ఎంపిటిసి పిరప్ప, మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్రార్,కామేశ్వర్, బాబు నాయక్,శ్యామ్,కృష్ణ,జ్ఞానేశ్వర్ పాటిల్, జైరాజ్,వివిధ గ్రామాల వార్డు మెంబర్లు తది తరులు ఉన్నారు.

## జిల్లాల కుదింపు నిర్ణయం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

- బీఆర్ఎస్ నాయకులు దాచారం కనకయ్య



**గజ్వేల్ జనవరి 12(సిరి న్యూస్)** సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తే ఊరుకోమని మరో తెలంగాణ ఉద్యమం తప్పదన్నారు సోమవారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో కనకయ్య మాట్లాడుతూ.చిన్న రాష్ట్రాలు, చిన్న జిల్లాలతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన జిల్లాలను రద్దు చేయడం అన్యాయమని. కేసీఆర్, హరీశ్ రావు లపై కక్షపూరితంగానే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని. రాజకీయ కక్షతో ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టడం సరి కాదన్నారు. ప్రజలతో సంప్రదింపుల లేకుండా నిర్ణయాలు తీసుకోవడం ప్రమాద కరమని హెచ్చరించారు కేసీఆర్ రైతుబంధును పండగలా ఇస్తే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దాన్ని దండగలా మార్చింది. రెండు సీజన్ల రైతుబంధు ఎగ్గొట్టి రైతులను అప్పుల ఊబిలోకి నెట్టారు. నాడు దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ పల్లెలు, నేడు కాంగ్రెస్ పాలనలో వెలవెలబోతున్నాయి. జాతీయ స్థాయి అవార్డుల్లో సగానికి పైగా తెలంగాణకే వచ్చేవి. కానీ ఇప్పుడు కనీస నిర్వహణ లేక గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయన్నారు..

## గోదారంగనాథ స్వామి కళ్యాణోత్సవం



**సదాశివపేట. జనవరి 12 (సిరి న్యూస్)** :సదాశివపేట మండలం లోని వేంక టాపూర్ గ్రామంలో గల సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేంకటాచల దివ్య క్షేత్ర స్వయంభూ శ్రీ పద్మావతీ గోదా సమేత శ్రీ అద్భుత వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసవ్రత మహోత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం శ్రీ గోదా రంగనాథస్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణమహోత్సవం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించి స్వామి వారి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా దేవతా మూర్తులను పుల మాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించగా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది.

## బహదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్ నిర్మాణంలో నిర్లక్ష్యం ఎందుకు



**అందోల్ జనవరి 12(సిరి న్యూస్)** : గత ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆహా యంలో బహదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్ అన్ని ఆధునిక హంగులతో నిర్మాణం చేయడం కోసం నిధులను మంజూరు చేయడం జరిగింది.ప్రభు త్వం మారి రెండేళ్లు పూర్తి అయిన నేటి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు పట్టించు కోవడం లేదు ఇప్పటికి అయిన అందొలు నియోజక వర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెంటనే స్పందించి బహదూర్ ఖాన్ ఫంక్షన్ హల్ నిర్మాణం చేయాలనీ ముస్లిం మైనార్టీ నాయకులు జోగిపేట ప్రజల పక్షాన కోరుతున్నారు.వెంటనే నిర్మాణం చేపట్టక పోతే తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని ఖాజా మైనొద్దిన్ యం.డి.రఫీక్ లు అన్నారు.

## తుది జాభితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం



**అందోల్ జనవరి 12 (సిరి న్యూస్)**: అందోల్ జోగిపేట పురపా లక సంఘం సాధారణ మునిసిపల్ ఎన్నికలు-2026 తుది ఓటర్ల జాభిత విడుదల చేయడం జరిగింది. పట్ట ణములో మొత్తం 16450 ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు 8564 కాగా పురుష ఓటర్లు 7886 గా వున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇట్టి తుది జాబితాను కార్యాలయ నోటీసు బోర్డు పై ఉంచడం జరిగింది అని కమిషనర్ ఏ రవీందర్ అన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.